1993 నుంచి 2013 వరకు వెలువడిన **నడుస్తున్న చరిత్ర** కు నేటి రూపం

సంపుటి : 5
సంచిక : 7
పుటలు : 52
రు. 20 లు
తెనాలి

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

నుడి నాడు నెనరు

సెప్టెంబరు 2019




మాతృభాషా మాధ్యమం: వెంకయ్యనాయుడుగారికి జేజేలు

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

సంపాదకుడు : డా॥ సామల రమేష్‌బాబు 9848016136

తోడ్పాటు : డా॥ గారపాటి ఉమామహేశ్వరరావు,
డా॥ వెన్నిసెట్టి సింగారావు, డా॥ సుందర్ కొంపల్లి, రహ్మానుద్దీన్ షేక్,
సరస్వతుల రామనరసింహం(సరసి), తమ్మా శ్రీనివాసరెడ్డి

సెప్టెంబరు 2019

◆ తెలుగు అభివృద్ధి, సాధికారతల కోసం...
◆ తెలుగు భాషోద్యమ నిర్మాణం కోసం...
◆ ఆంధ్ర, తెలంగాణ, ఇతర రాష్ట్రాలు, విదేశాల్లోనూ ఉన్న తెలుగువారి కోసం...



## రచయితలకు సూచనలు

తెలుగు భాష, సాహిత్యం,సాంస్కృతికతలతో పాటు తెలుగువారి చరిత్రకూ, సంస్కృతికీ, సాధికారతకూ, ప్రగతికీ చెందిన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై రచనలకు స్వాగతం. వ్యాసం, కథ, వచన కవిత, పాట –రచనను ఏ రూపంలో నైనా పంపవచ్చు.

1. వ్యాసాలు ముద్రణలో 1 నుండి 3 పుటలకు మించకూడదు. కథ 3 పుటలకు మించకూడదు. కవితలు 20 నుంచి 30 పంక్తులకు మించకూడదు. విమర్శలు విషయం పైనే ఉండాలి గాని వ్యక్తులపై గురిపెట్టి చేయరాదు. సరళమైన తెలుగులో వ్రాయాలి.

2. రచనలను యూనికోడ్‌లో గాని, అనుఫాంట్స్‌లో గాని టైప్ చేసి పి.డి.ఎఫ్ మరియు పి.ఎం.డి. రెండింటిలోనూ పంపాలి. లేదా ఎ4 సైజు కాగితంపై వ్రాసి, స్కాన్ చేసి *editorammanudi@gmail.com* కు పంపాలి. కొరియర్ / రిజిస్టర్డ్ / సాధారణ పోస్టులో కూడా పంపవచ్చు.

3. రచనతో పాటు పోస్టల్ చిరునామా, ఫోన్ నంబరు, ఉంటే ఇ-మెయిల్ చిరునామా కూడా ఇవ్వాలి. ఈ వివరాలు లేని రచనల్ని తీసుకోలేము.

4. రచన స్వంతమేనని, ఇతర పత్రికలకుగాని, ఇంటర్నెట్ పత్రికలకుగాని పంపలేదని, ఇంతవరకు ఎక్కడా ప్రచురణ కాలేదని హామీ పత్రాన్ని తప్పనిసరిగ పంపాలి. ముందుగా సోషల్ మీడియాలో పెట్టిన రచనలను ప్రచురణకు స్వీకరించ లేము.

వలగూడు (ఇంటర్నెట్)లో
*www.ammanudi.org* చూడండి.

## లోపలి పుటలలో....


| | | | |
|---|---|---|---|
| సంపాదక హృదయం: | వెంకయ్యనాయుడు గారికి జేజేలు | | 05 |
| ముఖ్యమంత్రిగారికి లేఖ : | | తెలుగు భాషోద్యమ సమాఖ్య | 06 |
| మిశ్ర సమాసాలు : | తెలుగాంగ్ల మిశ్ర సమాసాలు.. | ప్రొ.పులికొండ సుబ్బాచారి | 07 |
| తెలుగు బోధన : | ప్రాథమిక మాధ్యమిక... | కీ.శే.మధురాంతకం రాజారాం | 10 |
| తెలుగు భాషా దినోత్సవం : | ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం... | బి.వి.అప్పారావు | 15 |
| తెలుగు భాషా దినోత్సవం : | మాతృభాషలోనే ప్రాథమిక... | డా॥ సామల రమేష్‌బాబు | 16 |
| తెలుగు భాషా దినోత్సవం : | తెలుగుభాషా దినోత్సవం... | సద్లపల్లి చిదంబరరెడ్డి | 18 |
| జాతి సంపద : | చారిత్రక సంపదను కోల్పో... | వకుళాభరణం రామకృష్ణ | 19 |
| సంప్రదాయం-సాధికారిత : | 'ఇంటిపేరు కస్తూరివారు...' | డా.పి.శివరామకృష్ణ 'శక్తి' | 21 |
| వ్యక్తిత్వం : | నడుస్తున్న సారస్వతమూర్తి. | డా. మండలి బుద్ధప్రసాద్ | 23 |
| ఆదర్శం : | విద్యారంగానికి మండలి... | డా. గంధం సుబ్బారావు | 34 |
| రామాయణం : | గోన బుద్ధారెడ్డి.... | డా॥ఈమని శివనాగిరెడ్డి (స్థపతి) | 40 |
| పిట్టచూపు : | కాశ్మీర్‌లోయలో ప్రజావిశ్వాసం... | చలసాని నరేంద్ర | 44 |
| పుస్తక సమీక్షలు: | | జె. కనక దుర్గ | 48 |
| | | ఎం.వి. శాస్త్రి | 50 |
| నవల : | జగమునేలిన తెలుగు | డి.పి.అనూరాధ | 25 |
| ధారావాహికలు : | జోగిని మంజమ్మ ఆత్మకథ | రంగనాథ రామచంద్రరావు | 30 |
| | సొతంత్రకాల సదువులు-4 | నంద్యాల నారాయణరెడ్డి | 36 |
| కవితలు : | ప్రేమికుడొస్తున్నాడు జాగ్రత్త | డా॥ సి.భవానీదేవి | 33 |
| | పాత్ర | కోట రవిప్రకాష్ | 46 |


రేఖాచిత్రాలు, ముఖచిత్రం
**పావులూరి చిదంబరేశ్వరరావు**

కంప్యూటరీకరణ
**లంకె జనార్దన్**

**'అమ్మనుడి'లో ప్రచురణకై వార్తలు, ఫోటోలు, రచనలను కొందరు వాట్సప్ (WhatsApp) లో పంపుతున్నారు. వాటిని ప్రచురణకు స్వీకరించలేము. దయచేసి కొరియర్‌లో / రిజిస్టర్డ్ పోస్టులో, లేదా editorammanudi@gmail.com కు పంపించండి. – సంపాదకుడు**

రచనలు, ఉత్తరాలు పంపుటకు చిరునామా:
సంపాదకుడు: **అమ్మనుడి**, జి-2, శ్రీ వాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి,
మాచవరం,విజయవాడ-520004.
కార్యాలయం : *0866-2439466* సంపాదకుడు : *9848016136* *e-mail* : editorammanudi@gmail.com

రచయితల అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

ప్రొఫెసర్ పులికొండ సుబ్బాచారి
9440493604

# తెలుగాంగ్ల మిశ్ర సమాసాలు-సామాసిక కార్యాలు

మొదట ఇక్కడ వ్యాసానికున్న శీర్షికలో తెలుగాంగ్ల మిశ్ర సమాసాలు అని చెప్పాను. అవి ఏమిటో వివరించే ముందు ఈ పదం 'తెలుగాంగ్ల' ఎలా ఏర్పడిందో చెప్పాలి.

చిన్నయసూరి బాలవ్యాకరణంలో సంధిపరిచ్ఛేదం మొదటి సూత్రమే "ఉత్తున కచ్చు పరంబగునపుడు సంధియగు" మొదటి పదం చివరలో 'ఉత్తు' అంటే హ్రస్వ ఉకారం ఉండి, దానితర్వాత కలిసే పదం మొదటి వర్ణంగా అచ్చు ఉంటే దానికి సంధి జరుగుతుంది అని దీని అర్థం. ఈ సూత్రం చెప్పిన తర్వాత వృత్తిలో సూరి ఇంకా వివరం ఇచ్చాడు. "పూర్వపరస్వరంబులకు బరస్వరంబేకాదేశం బగుట సంధి యనంబడు" అని వివరించాడు. పైన 'తెలుగాంగ్ల' అనే సంధిలో 'తెలుగు' 'ఆంగ్ల' అనే రెండు పదాలున్నాయి. ఆంగ్లము అనే పదం ఇంగ్లీషుకు మనం తయారు చేసుకున్న తెలుగు పదం. ఇక్కడ సూత్రంలో చెప్పినట్లు మొదటి పదం చివరలో ఉత్తు ఉంది. ఇక రెండో పదం చివరలో అచ్చు 'ఆ' ఉంది. అంటే ఇక్కడ రెండు పదాల కలయిక పైన చెప్పిన సూత్రంతో చక్కగా సరిపోతుంది అని స్పష్టం. అలా సంధి జరిగినప్పుడు పరస్వరమైన ఆ ఏకాదేశమై 'తెలుగాంగ్ల' అనే సంధి జరిగి, ఈ పదబంధం ఏర్పడుతుంది. వ్యాకరణ నియమాల ప్రకారమే తెలుగాంగ్ల తయారైంది. ఇక తెలుగాంగ్ల మిశ్రసమాసాలేమిటో చూద్దాం.

భాష నిత్యం మార్పునకు లోనవుతూ ఉన్న ప్రవాహం. భాషలో పరిణామాలు ఇటీవలి కాలంలో చాలావేగంగా జరుగుతున్నాయి. ఒకప్పుడు సాహిత్యంలో పరిణామాలు వేగంగా వస్తుంటే భాషలో పరిణామాలు చాలా అలస్యంగా జరిగేవి. కాని నేడు భాషలో పరిణామాలు కూడా చాలా వేగంగా జరుగుతున్నాయి. దీనికి చాలా కారణాలున్నాయి. సమాజంలో వస్తున్న పరిణామాలు చాలా వేగంగా రావడంతో ఆ వేగంతో భుజం కలుపుతూ భాషలో కూడా పరిణామాలు వేగంగా వస్తున్నాయి. అది ఎలా జరుగుతూ ఉందో చూద్దాం.

నిత్యజీవనానికి చెందిన విషయాలలో ఒక ఉదాహరణ గ్రహిస్తే భాషావినియోగంలో వచ్చిన మార్పును ఇక్కడ గ్రహించవచ్చు. ఇంతకు ముందు గ్రామాలలో పాలు అమ్మేవారు కారు. గిద్దె రెండుగిద్దెల పాలు పొరుగువారికి ఊరికినే పోసేవారు. క్వచిత్తుగా అమ్మేవారు. ఆయా ఇండ్లలో పాడి చేసుకుంటూ, వారి పాలను వారే వినియోగించుకునేవారు. కొందరు పాడి లేనివారు ఉండేవారు. కొందరు తమ అవసరాలకన్నా తమ పాడిలో అధికంగా పాలు వచ్చేవారు ఉండేవారు. ఇలాంటి వారి దగ్గరనుండి లేనివారు అక్కడి కక్కడే కొనుక్కునే వారు. కాని, పల్లెలలో ఈ పరిస్థితి మారింది. ప్రతి పల్లెలో పాల కేంద్రం, ఎవరో ఒక వ్యక్తి నిర్వహించేది ఒకటి, వచ్చింది. జనం పాలు తెచ్చి 'పాలకేంద్రం'లో పోస్తున్నారు. ఆ పాలను 'పాలమీటరు'తో కొలిచి, వెన్నశాతం నిర్ణయించి, ఆయా ఇండ్లవారికి డబ్బులు చెల్లిస్తాడు ఆ కేంద్రం వ్యక్తి. ఆ పాలను 'పాలక్యాను'లో పోసుకొని, 'పాలవ్యాను'లో పక్కనున్న బస్తీకి తీసుకుపోయి అమ్ముతాడు. ఊరులో పాలు లేనివారికి, ఉన్న వారు విడిగా అంటే చిల్లరగా అమ్మరు. దీనిఫలితంగా పాడిలేనివారు అదే గ్రామంలో ఉన్న షాపుకు వెళ్ళి 'పాకెట్‌పాలు' కొనుక్కోవలసి వస్తూ ఉంది. ఈ 'పాలపాకెట్లు' దగ్గరలో ఉన్న బస్తీ నుండి పల్లెలకు వస్తున్నాయి. ఈ పాకెట్లు క్రేట్లలో వస్తాయి. ఈరోజున గ్రామాల ప్రజలు పాలు బస్తీకి అమ్ముతున్నారు. పాకెట్లలో పాలు బస్తీనుండి కొనుక్కుంటున్నారు తిరిగి పల్లెవాసులు. పాలపరిశ్రమలు పెరిగాయి. ఇంతకుముందు డెయిరీ ఇండస్ట్రీ ఒకటే ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండేది. పాలశీతలీకరణ కేంద్రాలు అని క్లుప్తంగా పాలకేంద్రం అని అనేవారు. కాని నేడు ప్రైవేటు డెయిరీలు చాలా వచ్చాయి. ప్రతి పల్లె నుండీ ఇదే వ్యాపారం సాగుతూ ఉంది. ఈ సామాజిక పరిణామంవల్ల భాషలో వచ్చిన పరిణామాన్ని ఒక్కసారి ఇక్కడ చూడవచ్చు. **పాలక్యాను, పాలమీటరు, పాలపాకెట్టు, పాలక్రేట్లు పాలవ్యాను, పాలట్యాంకరు** ఇన్ని కొత్తపదాలు తెలుగు వినియోగం లోనికి వచ్చాయి. ఈ పదాలను గమనిస్తే పూర్వపదంగా పాలు అనే పదం ఉంది ఇక ఉత్తరపదాలు అన్నీ ఇంగ్లీషుపదాలే. తెలుగు ఇంగ్లీషు పదాలతో సమాసాలు ఏర్పడ్డాయి. ఇలా సమాసాలు చేయమని ప్రజలకు ఎవరూ చెప్పలేదు. లేదా ఇంగ్లీషు పదాలను తెలుగు లోనికి అనువాదం చేసుకొని వినియోగించుకోవాలని వారు భావించలేదు. వారి జ్ఞానంలోనికి వచ్చిన ఇంగ్లీషు పదాన్ని నేరుగా తెలుగు పదంతో కలిపి వాడారు. ఇలా వాడ వద్దు ఇంగ్లీషు పదాన్ని తెలుగు చేసుకొని వాడుకోమని ఎవరైనా పండితుడు చెప్పినా లేదా ప్రభుత్వం వారు నిర్దేశించినా ఫలితం ఉండదు. జనవ్యవహారాన్ని ఎవరూ మార్చలేరు. అంటే ఇది అనివార్యంగా జరుగుతూ ఉన్న భాషాపరిణామం అని అర్థం చేసుకోవాలి. అంతే కాని భాషావేత్తలు ఇక్కడ తెలుగు సంకరం అవుతూ ఉందనో లేదా చెడిపోతుందనో అనుకో కూడదు. దీన్ని సహజపరిణామంగానే భావించి భాషలో ఇలా అనివార్యంగా వస్తున్న పరిణామాలను విశ్లేషించవలసి ఉంటుంది.

తెలుగు ఇంగ్లీషు మిశ్రసమాసాలు ఏర్పడడానికి మరొక బలమైన కారణం ఉంది. జనవ్యవహారం మొదటిది అయితే రెండో ప్రధానమైంది పత్రికా రచన. దినపత్రికల అవసరాలు ప్రతిదినం పెరుగుతుంటాయి. కారణం ప్రతిదినం కొత్త ఘటనో ఆవిష్కరణో కొత్తతరహా వార్తో వస్తూ ఉండడం, అందుకోసం కొత్త పదాలను వెతుక్కుంటూ ఉంటుంది పత్రికా రంగం, అనువాదం చేసుకుంటుంది. కొన్ని పదాలు పదబంధాలు నిలబడి స్థిరపడతాయి. మరికొన్ని ఆ ఒకటి రెండు రోజులు అవసరం తీరిన తర్వాత మరుగున పడతాయి.

ఈ రెండింటి తర్వాత తెలుగాంగ్ల మిశ్రసమాసాలు ఏర్పడడానికి మరొక ప్రబలమైన శక్తి దృశ్యమాధ్యమం.

ఉపగ్రహఛానళ్ళు ప్రతి గ్రామంలో, కొండకోనల్లోనూ వ్యాప్తి చెందడం, మాధ్యమాలభాష జనవ్యవహారంపైన చాలా తీవ్రమైన

తెలుగుభాషా దినోత్సవం

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన గిడుగు రామమూర్తి జయంతి సభ



ప్రాచీన, ఆధునిక జానపద సాహిత్యం లోని విశిష్టమైన తెలుగు పదాలను సేకరించి, పత్రికలు, ఇతర ఎలక్ట్రానిక్ మాధ్యమాల సహ కారంతో, ఆ పదాలను జనబాహుళ్యంలోకి ప్రవేశ పెట్టి, ప్రజలు ఆ పదాలను విరివిగా వాడే విధంగా కార్యక్రమాలను రూపొందించే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, అధికారభాషా సంఘం అధ్య క్షులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ప్రకటిం చారు.

గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా, రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన అధికార భాషా దినో త్సవ సభకు ఆచార్య యార్లగడ్డ అధ్యక్షత వహిం చారు.

విశాఖపట్నం ఉడా చిల్డ్రన్స్ ఎరీనా హాలు లో జరిగిన కార్యక్రమంలో యార్లగడ్డ మాట్లా డుతూ శ్రీకాకుళం మొదలు చిత్తూరు వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల మాండలికాలతో నిఘం టువును రూపొందిస్తామన్నారు. అలాగే, తెలుగు భాషకే స్వంతమైన అవధాన ప్రక్రియను అభివృద్ధి పరచడానికి, అవధాన శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఉన్నత పాఠశాలల స్థాయి విద్యార్థినీ, విద్యార్థులలో పద్య రచనా ప్రక్రి యను పెంపొందించడానికి 'భవిష్యత్ సాహిత్య నిధి' కార్యక్రమాలు రూపొందిస్తాం.

ప్రపంచ ఆధునిక సాహిత్యాన్ని అధ్య యనం చేయడానికి అవసరమైన కార్యక్రమాలను నిర్వహించి, తెలుగు సాహిత్యంలో, సమకాలీన సాహిత్య విలువలు ముద్రించి ప్రజలకు అందు బాటులోకి తెస్తామని ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అన్నారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా రావడానికి ప్రధానంగా కృషి చేసినది మాజీ ముఖ్యమంత్రి డా.వై.యస్. రాజశేఖరరెడ్డి అని నివాళులర్పించారు. మాండలికాల ముత్యాల సరం మన తెలుగు భాష అని, అలాంటి తెలుగు భాషను ప్రజల భాషగా తీర్చి దిద్దడంలో మహో ద్యమం చేసిన గిడుగు రామమూర్తి పంతులుగారికి తెలుగుజాతి ఋణపడి వుంటుందని అన్నారు. అధికార భాషగా తెలుగును పరిపాలనా రంగంలో పూర్తిగా అమలు చేయడం గురించి 'అధికార భాషా సంఘం' అధ్యక్షుడు ఏమీ ప్రస్తావించలేదు.

సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ మంత్రిత్వ శాఖలో భాగమైన అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషా పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. సభలో అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి వినయ్‌కుమార్ తన ప్రసంగంలో భాషా, సంస్కృతుల కన్నా, పర్యాటక శాఖ గురించి ఎక్కువగా మాట్లాడి, గిడుగు రామమూర్తి పంతులుగారి గురించి, భాష గురించి మూడే నిముషాలు ప్రసంగించడం సభికులను ఆశ్చర్య పరిచింది.

అతిథిగా పాల్గొన్న గాజువాక శాసన సభ్యులు టి.నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే అన్ని ఉద్యోగ ప్రవేశ పరీక్షలు మాతృ భాషలో నిర్వహించ గలిగినప్పుడే తెలుగు భాష పైన ప్రేమ పెరుగుతుందన్నారు. తెలుగువారు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేశ పరీక్షలలో తెలుగు అభ్యర్థులకు గతంలో వున్న పదిహేను అదనపు మార్కుల సౌలభ్యం ఇటీవల తొలగించేశారన్నారు. ప్రభుత్వం, అధికారులు నిర్వాసితులైన నిరుద్యోగులకు ఈ అంశంలో న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ, పాలనా వ్యవహారాల్లో పూర్తిగా మరాఠీభాషనే ఉప యోగిస్తున్న మహారాష్ట్ర ప్రభుత్వాన్ని, అక్కడి ప్రజల్ని మనం ఆదర్శంగా తీసుకున్నప్పుడే, తెలుగు భాష మనుగడ కాపాడగలుగుతామన్నారు. తాను చిన్నతనంలో 'మమ్మీ' అని పిలిచిన పిలుపుకు, తర్వాత 'అమ్మ' అని పిలిచిన పిలుపుకు ఉన్న తేడాను అనుభవించానని తన స్వానుభవాన్ని ఉదహరించారు.

గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ కమి షనర్ డా.జి.సృజన ప్రసంగిస్తూ, జర్మన్, ఫ్రెంచి, స్వీడిష్ దేశాలు పరిపాలన తమ మాతృభాషలోనే చేస్తున్న అంశం మనం గమ నించాలన్నారు. తెలుగుభాష ఔన్నత్యాన్ని తెలిపే మంచి గీతాన్ని ఆలపించి – అందరి ప్రశంస లందుకున్నారు.

జిల్లా సంయుక్త కలెక్టరు శివశంకర్, తాను తెలుగు మాధ్యమంలో చదువుకున్నానని, తెలుగుభాషలోనే సివిల్ సర్వీస్ పరీక్షరాసి ఉత్తీ ర్ణుడైన తీరు వివరించారు. ఒక ఉపాధ్యాయుని తరహాలో తెలుగుభాషా విశిష్టతను సోదాహర ణంగా వివరించిన తీరు అందరినీ ఆనందభరి తుల్ని చేసింది.

గిడుగు రామమూర్తి పంతులు మను మలు గిడుగు వెంకటరామకృష్ణారావు, గిడుగు వెంకట నాగేశ్వరరావు, గిడుగు వెంకట రామ రాజులను సత్కరించారు. గిడుగు వెంకట రామకృష్ణారావు రచించిన "ఇద్దరూ ఇద్దరే" పుస్తకాన్ని మంత్రి ముత్తంశెట్టి ఆవిష్క రించారు.

ఈ సభలో ఇంకా, విశాఖ, అనకాపల్లి లోక్‌సభ సభ్యులు ఎం.వి.వి. సత్యన్నారాయణ, డా.భీశెట్టి వెంకట సత్యవతి, వి.ఎం.ఆర్.డి.ఎ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, జిల్లా కలెక్టరు వి.వినయ్‌చందు పాల్గొన్నారు.

సభ చివరలో ఆచార్య చందు సుబ్బా రావు, ఆచార్య సిమ్మన్న, ఎల్.ఆర్.స్వామి, డా.డి. వి.సూర్యారావు, పరవస్తు ఫణిశయన సూరి, విరి యాల గౌతం, వంగపండు ప్రసాదరావు తది తరులను సత్కరించారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రం ఉద్యోగిని శ్రీమతి అన్నపూర్ణ వ్యాఖ్యానం సభకు వన్నె తెచ్చింది.

– బి.వి. అప్పారావు

9347039294

(అధికార భాషా సంఘ అధ్యక్షునిగా లక్ష్మీప్రసాద్‌గారి నియామక ఉత్తర్వు జి.ఓ ను 47వ పుటలో చూడండి)

తెలుగుభాషా దినోత్సవం

సడ్లపల్లె చిదంబరరెడ్డి
9440073636

# తెలుగుభాషా దినోత్సవం అంటే !!

ఇప్పుడు రాష్ట్రమంతా గిడుగురామ్మూర్తి పంతులుగారి జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాలు జరుగుతున్నాయి. నాకు తెలిసి తెలుగు ఉపాధ్యాయులు, ఉపన్యాసకుల్లో చాలా మందికి గిడుగు వారు ఆశించిన తెలుగు ఏది? అనేది తెలియదు.

అందుకే పిల్లలతో పద్య పఠనాలు చేయించి, పండితుల్ని పిలిపించి అష్టావధానాలు నిర్వహించి, కృష్ణదేవరాయల కాలపునాటి భువనవిజయం ప్రదర్శించి బహుమతులు ప్రదానం చేసి, సన్మానాలతో ముంచెత్తు తున్నారు. ఇది గత సంవత్సరం నేను చాలా పాఠశా లలు కళాశాలల్లో ప్రత్యక్షంగా గమనించినది. అష్టావధానం, భువన విజయం వంటి వాటిని నేను వ్యతిరేకించడం కాదు. అవి భాషకు సంబంధించిన కళారూపాలు. వాటికీ గిడుగువారు ఆశించిన తెలుగుకూ సంబంధమే లేదు.

కొన్ని చోట్లయితే గిడుగువారు ఎక్కడ పుట్టినారు? అతని అమ్మానాయనగార్ల పేర్లు? ఎక్కడెక్కడ పని చేశాడు? ఏ పుస్తకాలు రాశాడు? ఎప్పుడు కనుమరుగైనాడు వంటి విషయాలు పిల్లల చేత బట్టీ పట్టిస్తున్నారు!! ఇప్పటిదాకా తెలుగుభాషాభివృద్ధికి కృషి చేసిన వందలూ వేలకొద్దీ భాషాభిమానుల్లో గిడుగువారి జన్మదినాన్ని మాత్రమే భాషా దినోత్సవంగా ఎందుకు జరుపుతున్నారో మూలాలకు వెళ్లి ఆకళింపు చేసుకోలేక పోతున్నారు.

గిడుగురామ్మూర్తి గారు 1880 లో పర్లాకిమిడి మహారాజా వారి కళాశాలలో చరిత్ర ఉపన్యాసకులుగా పని చేశారు. అక్కడికి దగ్గర అడవుల్లో ఉండే సవరభాష అమ్మనుడిగా మాట్లాడే విద్యార్థులు కూడా వచ్చేవారు. అంటరానితనమూ, బడుగుల అణచివేతా విరివిగా ఉన్న ఆకాలంలోనే అతను కొందరు బీద సవర విద్యార్థులను తన ఇంట్లోనే ఉంచుకొని చేయూత నిచ్చేవాడు. ఆ పిల్లలు మంచి క్రమశిక్షణతో కష్టపడి చదివేవారు. ఇంటి పనులు పొలం పనులూ కళాత్మకంగా చేసేవారు. అయినా చదువులో మాత్రం అందరికంటే వెనుకబడి ఉండేవారు. ఏ విషయాన్నడిగినా మూగగా ఉండేవారు... స్వేచ్ఛగా గొంతువిప్పి మాట్లాడేవారుకారు! అది ఎందుకో అతనికి అర్థమయ్యేదేకాదు!! అందుకే అడవుల్లోని వారి జీవన విధానం తెలుసుకోవాలన్న కుతూహలంతో తరచూ వారి ఆవాసాలకు వెళ్లేవాడు.

వారు పాఠశాలలో ఉన్నదానికి భిన్నంగా అక్కడ చురుగ్గా గంతులేస్తూ గలగలా మాట్లాడుతూ ఉన్నదాన్ని గమనించి ఆలోచనలో పడ్డాడు. ఫలితంగా వారు నిత్యవ్యవహారంలో మాట్లాడే సవర భాషకు అక్షరాలు వ్యాకరణం తయారు చేసి వారి భాషలోనే పాఠాలు బోధించాడు. అప్పుడు ఆ విద్యార్థులు మునుపటికన్నా చలాకీగా పాఠాలు చదువుతూ అడిగినవాటికి టకటకా జవాబులు చెబుతూ పరీక్షల్లో మునుపటికన్నా ఎక్కువ మార్కులు సాధించ గలిగారు!!

ఈ ప్రయోగం ఆధారంగా వ్యవహారిక భాషోద్యమం ప్రారంభించాడు. దానితో ఇనుప పదాలయిన "నావుడు..అనువుడు" నుంచి కొంత సరళీకరించ బడినప్పటికీ మన పాఠ్యాంశ బోధన ప్రజల నిత్యవ్యవహార పదాల సహజత్వాన్ని అందుకోలేక పోతున్నది. ఆ విషయాన్ని నా అనుభవపూర్వకంగా చెబుతాను...

వానాకాలం చదువులవంటి వాటితో పట్టాపుచ్చుకొని ఉపాధ్యా యుడిగా బడిలో చేరి 1995 అనుకొంటా....మూడవ తరగతికి, కిరికెర హరిజన వాడ అనే ప్రాథమిక పాఠశాలలో ఒక పాఠం. పేరు "కొబ్బరి చెట్టు". ఇది జలవనరులు మిక్కుటముగా ఉన్న చోట ఏపుగా పెరుగుతుంది. ఇది వివిధరకాలుగా మనకు ఉపయోగ పడుతుంది. లేత కాయలను కొబ్బరిబోండాలంటారు. వేసవికాలంలో ఇష్టంగా తాగుతారు. మగ్గిన కొబ్బరికాయల నుంచి తైలం తీస్తారు. దీనిని తలకు నూనెగానూ, వంటకాలకూ ఉపయోగిస్తారు. కొబ్బరి చెట్టు ఆకుల నుండి ఈనెలు తీస్తారు, వీటిని చీపుళ్లుగా వాడుతారు. కొబ్బరి కాయ మీద ఉండే పీచుతో తాళ్లు పేనుతారు. పరుపులు, తలదిళ్లకు వాడుతారు...ఇలా సాగుతుంది పాఠం.

ఆ బడి ముందే కొబ్బరిచెట్టు ఉంది. పాఠాన్ని చెప్పిన తరువాత జవాబులడిగితే తరగతిలో ఉన్న పది మందిలో ఏ ఒక్కరిద్దరు మాత్రమే చెప్పగలిగారు. వారి తడబాటు నాకు అర్థమయ్యింది. వెంటనే పాఠాన్ని "టెంకాయ మాను" అని మార్చి, ఇది నీళ్లు దండిగా ఉండే తావున ఎత్తుగా పెరుగుతుంది. దీన్ని మనము చాలా రకాలుగా వాడుకోవచ్చు. న్యాత(లేత) కాయలను యళనీరు అంటారు. యండాకాలములో దీనిని బాగా తాగుతారు. ఎండిన కొబ్బెర నుంచి నూనెను తీస్తారు. దీనిని వెంట్రుకలకు పూసుకొంటారు. వంటల్లోకూడా వాడుతారు. టెంకాయ ఆకుల నుంచి ఊచలు తీస్తారు. ఈ ఊచలతో పరకలు తయారు చేస్తారు. టెంకాయ మీద ఉండే నారతో పగ్గాలు పేడుతారు. లేపులు (పరుపులు) తలమూటలకూ వాడుతారు...అని బోర్డు మీదరాసి జవాబులడిగితే పదిమందిలో ఎనిమిది తొమ్మిదిదాకా టకటకా

( ...తరువాయి 20 వ పుటలో )

డా॥ పి. శివరామకృష్ణ 'శక్తి'
9441427977

# 'ఇంటి పేరు కస్తూరివారు...'

శాస్త్రవేత్తలు – ప్రజా శాస్త్రవేత్తలు విద్యావిధానాలు. కస్తూరి రంగన్ కమిటీ నివేదిక.

'చదువులోని ప్రాథమిక దశలోనే శాస్త్రవిజ్ఞానంలోని ప్రాథమిక భావనలకు బీజాలుంటాయి.విద్యార్థికి క్లాస్ రూమ్ బయట మాతృ భాషలో కలిగే శాస్త్ర విజ్ఞాన అనుభవాలకు, క్లాస్‌రూంలో పరాయి భాషలో చెప్పే విజ్ఞాన భావనలకు పొంతన అందక, సమన్వయం కుదరక, అతని అవగాహన విస్తృతం కాదు. శాస్త్రం మీదేకాక, చదువుమీద ఆసక్తి తగ్గుతుంది.'

మన విద్యావిధానం మీద వేసిన కమిటీలలో ప్రసిద్ధమైన కొఠారి కమిటీ చెప్పిన ఈ మాటలకు తగ్గట్లు పాఠాలు పెట్టకుండా, మన విద్యావేత్తలు దంతవేదాంతాలతో, ఉపదేశాలతో, కొత్త ప్రణాళికలతో పొద్దుపుచ్చుతుంటారు. ఆ పరంపరలో వచ్చినదే కస్తూరి రంగన్ నివేదిక.

2014 లో భాజపా అధికారంలోకి వచ్చిన కొత్తలో, పోటీ పరీక్షలలో నగరాలలో చదివినవారితో సమానంగా గ్రామీణ విద్యార్థులకు అవకాశాలు లేవంటూ ఆందోళన మొదలై క్రమంగా చప్పబడింది. అప్పట్లో వేసిన టి.యస్.సుబ్రమణియన్ కమిటి నివేదికను సరిదిద్దవలసిందిగా అంతరిక్ష శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కమిటీని కోరింది.

ఈ కమిటీ తక్షశిల, నలంద విశ్వవిద్యాలయాలు కత్తిపట్టకుండా భారతీయ విద్యలు ఖండాంతరాలను ప్రభావితం చేసాయని చెపుతూ, అటువంటివే స్వామి వివేకానంద సూక్తులను పేర్కొంటూ ముందుకు సాగింది.

జ్ఞానం ఒక పరిమళం. అది జిజ్ఞాసువులను ఆకర్షిస్తూనే ఉంటుంది. ఇచ్చి పుచ్చుకోటాలు జరుగుతూనే ఉంటాయి. ఫాహియన్, హుయన్‌సాంగ్ వంటి చైనా విద్యార్థులు చిరకాలం ఇక్కడవుండి, మన గ్రంథాలు తీసికెళ్ళి అనువదించుకున్నారు. పర్షియన్ పండితులు మన దేశాన్ని హిందూ దేశమన్నట్టే, మన అంకెలకు హిందసా అన్నారు. వారిద్వారా మన చదువులు యూరప్‌కు అందాయి. ధ్వంసమైన బౌద్ధగ్రంథాలను తిరిగితేవటంలో రాహుల్ సాంకృత్యాయన్ వంటి వారు చాలా శ్రమ పడ్డారు .ముస్లిం పాలనలో మందుగుండు సామగ్రి, పారసీగుర్రాలు, పెర్షియన్ చక్రం, కాగితం వచ్చాయి. పోటీ, వేగం, రాత కోతలను పెంచాయి.

మనదేశంలో అష్టాదశవృత్తులవారి ఉత్పత్తులకు ప్రపంచ మంతా గిరాకీ ఉండేది.కానీ వారి శాస్త్ర సాంకేతిక విశేషాలు మన వాచకాలలో చోటుసుకుంటే ఆ యా నేపథ్యం నుండి వచ్చిన విద్యార్థులకు సమానావకాశాలు దక్కి ఉండేవి. నగరాలలో ఉన్న విద్యార్థులకు కూడా ఈ మూలాలు తెలిసి ఉండేవి. ఆంగ్లేయుల పాలనలో సంప్రదాయ జ్ఞానాన్ని బాగానే అధ్యయనం చేసారు కానీ వాటిని పాఠాలలో చేర్చలేదు.

ఈ అవసరాన్ని గుర్తుచేయటానికి కావచ్చు సంఘపరివారంలో సామాజిక సమరసత 150 వ వివేకానంద జయంతి ఉత్సవాలలో వనవాసి, మత్స్యకార, అస్మితలను చేర్చింది. స్థానిక సంస్కృతులను గుర్తించ వలసిందిగా, గౌరవించ వలసిందిగా పిలుపునిచ్చింది.

కస్తూరి రంగన్ పనిచేసిన ఇస్రో, ప్రళయ కావేరిలోని శ్రీహరి కోటలో యానాదులను, మత్స్యకారులను తొలగించి రాకెట్ ప్రయోగ కేంద్రం నెలకొల్పింది.యానాదులకు మొక్కుబడిగా సంక్షేమ కార్యక్రమాలను నడుపుతుంది. కానీ, పక్కనే ఉన్న చెన్నైలో యానాదులను ఇరులవారుగా పిలుస్తారు. పాముల విషంపిండి తోలుతీసి అమ్మటం, ఎలుకలు పట్టటం ఇదీ వారి జీవన విధానం. పాము తరచు విషం పెడుతుంది, తోలుతీసి చంపేస్తే ఒకసారి మాత్రమే ఆదాయం వస్తుంది, కాబట్టి చంపకుండా విషం తీయడం నేర్చుకోండి అని నచ్చ చెప్పి, ఉద్యోగ రీత్యా చెన్నైలో స్థిర పడిన విదేశీయుడు జాన్ వారికి నచ్చచెప్పి శిక్షణ ఇచ్చాడు. వారిని సహకార సంఘంగా ఏర్పరచాడు. అతని కొడుకు రాములస్ విటేకర్ కూడా ఇదేకృషి కొనసాగించి డిగ్రీలు లేని సర్పశాస్త్రవేత్తగా పేరు పొందాడు. అతనికంటే 20ఏళ్ళు చిన్నదైన జానకి అనే స్థానిక ఫోటోగ్రాఫర్ సహచరిగా చేరింది'. మై హస్బండ్ అండ్ అనిమల్స్' అనే శీర్షికతో ఆంగ్ల దినపత్రిక ది హిందూలో ఆదివారం తమ అనుభవాలు రాస్తుంటుంది.

వాళ్ళు ఆగుంబేలో పాముల అభయారణ్యం అభివృద్ధి చేస్తున్నారు. ప్రపంచంలో ఇటువంటిది ఎక్కడాలేదు.

అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం సరస్సులలో పాముల సంతతి పెరిగి పోయింది.వాటిని అదుపులో పెట్టటానికి అక్కడి శాస్త్రవేత్తలు చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి.వారు రామ్ ను సంప్రదించారు. అయన ఇరుల బృందంతో వెళ్ళాడు. వాళ్ళు పాములతో ఆటాడుతూ వేటాడుతూ పాముల సంఖ్యను అదుపులోకి తెచ్చిన వార్త ప్రపంచ మంతా మారుమోగి పోయింది. స్ఫూర్తిదాయకమైన ఈ కృషి రాకెట్ కేంద్రం శాస్త్రవేత్తల దృష్టికి రాలేదు. నెల్లూరు, చెన్నైలలో ఉండే ప్రముఖులు ఈ కేంద్రానికి వచ్చే ప్రధాన మంత్రుల దృష్టికి ఈ విషయం తేలేదు.

ఇరుల యానాది తెగలవారు పొలాల్లో ఎలుకలు పడతారు. వారికి ఉపాధి భద్రత కల్పిస్తే ఎలుకలను చంపటానికి విష గుళికల వాడకం తగ్గించవచ్చునని, రామ్, జిల్లా కలెక్టరుకు ప్రతిపాదించారు. వాళ్ళను చదివించి పైకి తీసుకు రావాలి కానీ, వాళ్ళచేత ఎలుకలు పట్టించటం ఏం బాగుంటుంది అంటూ కలెక్టర్ పెదవి విరిచాడు. వాళ్ళు తమ పిల్లలు బాగుపడతారని చదివిస్తారు.ఒకరిద్దరికి చిన్న

ఆదర్శం

డా॥ గంధం సుబ్బారావు
9440624678

# విద్యారంగానికి మండలి వెంకట కృష్ణారావు సేవలు



నిష్కళంక రాజకీయనేత, అనవరత గాంధీసిద్ధాంత మార్గగామి, త్యాగధనుడు, ప్రపంచ తెలుగు మహాసభల స్రష్ట, దివిసీమ ఉప్పెన, తుఫాను బీభత్సంలో ప్రాణాలకు తెగించి నిరాశ్రయులకు అండగా నిలచిన మండలి వెంకట కృష్ణారావు గారు విద్యామంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యారంగానికి చేసిన సేవలు చిరస్మరణీయాలు.

1974-78 సంవత్సరాల మధ్య జలగం వెంగళరావు మంత్రి వర్గంలో విద్యాసాంస్కృతిక మంత్రిగా పనిచేసిన మండలి వెంకట కృష్ణారావు గారి కాలం రాష్ట్రంలో విద్యారంగానికి సువర్ణాధ్యాయమని చెప్పవచ్చు. అంత క్రితం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన రెండు వేర్పాటువాద ఉద్యమాల వల్ల విద్యాప్రమాణాలు పడిపోయాయి. ఈ ఉద్యమాలలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని, ప్రముఖ పాత్ర పోషించినందున వారిలో క్రమశిక్షణ లోపించింది. చదువు పట్ల శ్రద్ధ తగ్గిపోయింది. ఎలాగైనా ఉత్తీర్ణత సాధించాలన్న ఆలోచనతో అదుపు తప్పిన విద్యార్థుల మూలంగా ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ పరీక్షలలో అవినీతి పద్ధతులు విస్తరించాయి.

**పరీక్షల నియంత్రణ :** విద్యారంగంలో పెచ్చరిల్లిన ఈ లోపా లను సవరించడం ఒక సవాలుగా తీసుకున్నారు మండలి వెంకట కృష్ణారావు. పరీక్షా కేంద్రాల వద్ద సంచార దళాలను ఏర్పాటు చేసి, 144 సెక్షన్ అమలుచేసి, పరీక్షాకేంద్రాల వద్ద బయటివారి జోక్యాన్ని నిర్మూలించారు. సమాధాన పత్రాలను "స్పాట్ వాల్యుయేషన్" ద్వారా దిద్దించి పరీక్షల్లో అవినీతిని అదుపు చేశారు.

**అధ్యాపకుల సంక్షేమం :** విద్యా ప్రమాణాలను పెంచాలంటే అధ్యాపకులు సంతృప్తితో తమ విధులు నిర్వర్తించడం అవసరమని భావించి, అందుకు అనేక చర్యలు తీసుకున్నారు. వారి వేతనాలు, ఇతర సౌకర్యాల విషయంలో సానుభూతితో వ్యవహరించారు. ప్రైవేటు విద్యాలయాలపై ఎక్కువ అధికారాలను ప్రభుత్వానికి కల్పించే ఉద్దేశ్యంతో ఒక సమగ్రమైన విద్యా బిల్లును రూపొందించారు. మునిసి పల్ స్కూళ్ళల్లోని ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు అందక పోవడం గుర్తించి, మునిసిపల్ పాఠశాలలన్నింటికీ పూర్తి గ్రాంట్ చెల్లించేందుకు నిర్ణయించారు. ఉపాధ్యాయుల సంక్షేమ నిధిని మరింత వృద్ధి చేశారు.

**విద్యాశాఖ డైరెక్టరేట్ పునర్వ్యవస్థీకరణ :** కృష్ణారావుగారు విద్యారంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు తెచ్చారు. అప్పటి వరకు "డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్" గా వ్యవహరించబడుతున్న విద్యాశాఖ డైరెక్టరేట్ ను, "ఉన్నత విద్యా డైరెక్టరేట్" గానూ, పాఠశాల విద్యా డైరెక్టరేట్" గానూ విభజించి, ఉన్నత విద్యకు ఒక డైరెక్టర్ ను, పాఠశాల విద్యకు మరొక డైరెక్టర్ ను ఏర్పాటు చేశారు.

ప్రాథమిక విద్యకు ప్రత్యేకించి ఒక అదనపు డైరెక్టర్ ను నియమించి విద్యాశాఖ డైరెక్టరేట్ ను పునర్వ్యవస్థీకరించారు. విద్యాశాఖ పాలనలో తగిన మార్పులు తీసుకురావడానికి సూచనలు చేయవలసినదిగా "అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి"ని కోరారు.

**విద్యార్థుల సంఖ్య పెంపు :** ప్రాథమిక, మాధ్యమిక, సెకండరీ, ఉన్నత విద్యారంగాలలో విద్యాలయాల సంఖ్యను, వాటిలో విద్య నభ్యసించే విద్యార్థుల సంఖ్యను వృద్ధి చేశారు. 5వ పంచవర్ష ప్రణాళిక అంతానికి 6 నుంచి 11 సంవత్సరాల వయసు గల పిల్లలలో 100 శాతం బాలురను, 80 శాతం బాలికలను పాఠశాలలో చేర్చుకోవ డానికి తగిన ఏర్పాట్లు చేశారు. ఆయన అనుకున్న ప్రకారం పథకాలు అమలు జరిగి వుంటే, ఉచిత నిర్బంధ విద్యను గురించి భారత రాజ్యాంగం ప్రభుత్వాలకు చేసిన ఆదేశాలలో ఒక భాగం చెల్లింపబడి వుండేది.

అదే విధంగా 11-13 సంవత్సరాల వయసు గల పిల్లలలో 60 శాతం బాలురను, 40 శాతం బాలికలను పాఠశాలలో చేర్చు కోవడానికి ఏర్పాట్లు జరిగాయి. సెకండరీ స్థాయిలో దానిక నుగు ణంగా విద్యాలయాల సంఖ్యను, విద్యార్థుల సంఖ్యను వృద్ధి చేయ డానికి ఏర్పాట్లు జరిగాయి. రాష్ట్రంలో ప్రతి తాలూకాలోనూ జూని యర్ కళాశాలను స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుని, అందుకు తగిన కృషి చేశారు. ఫలితంగా 1975-76 విద్యాసంవత్సరం ముగిసే నాటికి ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ కళాశాలలు లేని తాలూకాలు 20 మాత్రమే మిగిలాయి. 1974-75 చివరికి ఉన్నత విద్యను గరిపే డిగ్రీ కళాశాలల సంఖ్య 214కు చేరింది.

డా॥ ఈమని శివనాగిరెడ్డి- స్థపతి
9848598446

# గోన బుద్ధారెడ్డి - రంగనాథ రామాయణం వివిధ పరిష్కరణలు

తెలంగాణాలోని మునుపటి మహబూబ్ నగర్, ఇప్పటి నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన వర్ధమానపురం (వడ్డమాను-నంది వడ్డ మాను) పాలకుడైన గోన బుద్ధారెడ్డి క్రీ.శ.13వ శతాబ్దిలో, **రంగనాథ రామాయణాన్ని** ద్విపద చందస్సులో రాశాడు. ఇది ద్విపద చందస్సులో వెలువడిన తొలి తెలుగు రామాయణం. అంతకు ముందు తిక్కన అదే శతాబ్దంలో **నిర్వచనోత్తర రామాయణాన్ని**, తరువాతి శతాబ్ది (క్రీ.శ.14)లో హుళక్కి భాస్కరుడు **భాస్కర రామాయణాన్ని** రాశారు. తరువాత క్రీ.శ.16వ శతాబ్దిలో మొల్ల, **మొల్ల రామాయణాన్ని**, క్రీ.శ.17వ శతాబ్దిలో రఘునాధనాయకుడు **రఘునాధ రామాయణాన్ని**, ఇదే శతాబ్దంలో కంకటి పాపరాజు **ఉత్తర రామాయణాన్ని**, కట్టా వరదరాజు ద్విపదలో **వరదరాజ రామాయణాన్ని**, 19వ శతాబ్దిలో గోపీనాధ వెంకటకవి, **గోపీనాధ రామాయణాన్ని** రచించారని, అటు తరువాత దాదాపు 50కి పైగా రామాయణాలు వచ్చాయని తెలుగు విశ్వవిద్యాలయము 2016లో ప్రచురించిన **శ్రీ రంగనాథ రామాయణము** (పూర్వోత్తర కాండములు) గ్రంథాన్ని పరిష్కరించిన ప్రముఖ చారిత్రక, సాహితీవేత్త డా.సంగనభట్ల నరసయ్య అదే గ్రంథానికి రాసిన అభిప్రాయంలో తెలియజేశారు. అంతే కాదు, ఎన్ని రామాయణాలొచ్చినా, గోనబుద్ధారెడ్డి రామాయణానికున్న ప్రశస్తి మరే రామాయణానికీ లేదని కూడ నరసయ్యగారు తేల్చి చెప్పారు.

క్రీ.శ.13వ శతాబ్దిలో గోన బుద్ధారెడ్డి రాసిన **రంగనాథ రామాయణాన్ని**, సీపీబ్రౌన్ - 1840లో శుద్ధప్రతిని తయారు చేయించారని, 1910లో **రంగనాథరామాయణాన్ని**, నాగపూడి కుప్పుస్వామయ్య పీఠికతో, వైఖరి సుందర రామయ్య పరిష్కరణలో వావిళ్ళ రామస్వామిశాస్త్రులు ముద్రించారనీ, **రంగనాథరామాయణ ఉత్తరకాండ** చెలికాని లచ్చారావు పీఠికతో వెలువడిందనీ, **రంగనాథ రామాయణాన్ని** పింగళి లక్ష్మీకాంతంగారి పీఠిక, కట్టమంచి వారి ముందుమాటతో ఆంధ్ర విశ్వవిద్యాలయం 1942లో ప్రచురించిందనీ, ఇదే సంవత్సరం వేటూరి ప్రభాకరశాస్త్రి పరిష్కరణలో తి.తి.దేవస్థానములు, రంగనాథ రామాయణాన్ని వెలువరించారనీ, వారే 2015లో తిరిగి ప్రచురించారనీ, ఆయా గ్రంథాలను క్షుణ్ణంగా పరిశీలించిన సంగనభట్ల నరసయ్యగారు తన అభిప్రాయంలో తెలియజేశారు.

ఇక, ఇప్పటివరకూ **రంగనాథరామాయణం**పై అందుబాటులోఉన్న రచనల్ని కూడా తిరగేస్తే, 1942లో ఆంధ్రవిశ్వ విద్యాలయం ప్రచురించిన పింగళి లక్ష్మీకాంతంగారి పీఠిక, వివరణాత్మకంగానే కాక, రచన, రచయితలపై నిర్దిష్ట అభిప్రాయాలను వ్యక్తపరిచింది. **రంగనాథ రామాయణాన్ని** గోన బుద్ధారెడ్డే రచించినట్లు, గ్రంథములోనే పేర్కొనగా, ఎవరో రంగనాథుడు రచించాడనుట అనుచితమని లక్ష్మీకాంతంగారు చెప్పారు. అంతేకాక, అవతారికలోని రచయిత వంశ వృక్షాన్ని పేర్కొంటూ, గోన కాటభూపతి, రుద్రభూపతి, బుద్ధభూపతి, విట్ఠలుడు, పూర్వరామాయణకర్తయైన బుద్ధభూపతి (గోన బుద్ధారెడ్డి) ల క్రమాన్ని గురించి కూడా చెప్పారు. ఇంకా, పూర్వరామాయణాన్ని రచించిన గోనబుద్ధారెడ్డి ఆదేశం ప్రకారం, తాము ఉత్తరకాండను రాశామని, బుద్ధారెడ్డి కుమారులు కాచ, విట్ఠల భూపతులు గ్రంథంలో పేర్కొన్న విషయాన్ని కూడా ఆయన తన పీఠికలో పొందుపరిచారు.

1942వ సం॥లో వేటూరి ప్రభారకశాస్త్రి పరిష్కర్తగా తిరుమల తిరుపతి దేవస్థానములు ప్రచురించిన గోనబుద్ధారెడ్డి **రంగనాథ రామాయణానికి** డా.కట్టమంచి రామలింగారెడ్డి 'అనుబంధ పీఠిక: కొన్నిమీమాంసలు' అన్న నివేదనను పొందుపరచారు. అందులో, గొప్ప పండితుడైన ప్రభాకరశాస్త్రిగారు అనారోగ్యంపాలు కావటాన, పీఠికాభారము తనపైన పడినదనీ, దానికి అనుబంధంగా ఈ చిన్ని వ్యాసాన్ని రాశాననీ, తనకు గోనబుద్ధారెడ్డి గురించి మల్లంపల్లి సోమశేఖరశర్మ తెలియజేశాడని చెప్పుకున్నాడు. ఈ అనుబంధంలో గ్రంథ కర్తృత్వ వివాదము, అవాల్మీక వృత్తాంతములు, ఈ రామాయణానికి పండితులలో ప్రశస్తి తక్కువ, ఆర్యదృష్టి - ద్రావిడదృష్టి, వాల్మీకము నందలి కొన్ని మీమాంసలు అన్న వివాదాలపై పండితుల అభిప్రాయాలు కోరుతూనే, తన మనసులోని మాటలనుకూడా ప్రస్తావించారు.

ఇదే గ్రంథాన్ని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి సంపూర్ణ గ్రంథావళి : **రంగనాథ రామాయణము**, గ్రంథకర్త -గోన బుద్ధారెడ్డి, పరిష్కర్త : శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి, ప్రచురణ: శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రి వాఙ్మయపీఠము, తి.తి.దేవస్థానములు, తిరుపతి వారు 2015లో పునర్ముద్రించగా, అందులో కట్టమంచి రామలింగారెడ్డిగారి అనుబంధ పీఠిక కూడా (XLI-XLVIII) పొందుపరచబడింది.

నేను, రంగనాథ రామాయణంపై ఇప్పటివరకూ వెలువడిన గ్రంథాలను, పరిష్కర్తల పీఠికలను సేకరించే పనిలో ఉండగా, 4.4.2018న ప్రముఖ పరిశోధకులు డా.తవ్వా ఓబులరెడ్డిగారు, 1949లో రాయలు అండు కో, పబ్లిషర్స్ & బుక్‌సెల్లర్స్, కడపనుంచి ప్రచురించిన రంగనాథ రామాయణము (ద్విపద కావ్యము)ను నాకు వాట్సాప్ ద్వారా పంపారు. ఇది మద్రాస్‌లోని 329, మింట్‌స్ట్రీట్‌లో నున్న టీవీసీ ప్రెస్‌లో విరోధి వత్సరాదిన ముద్రించబడిందనీ, ఈ గ్రంథానికి కావ్య పురాణతీర్ధ, విద్వాన్ జనమంచి సుబ్రహ్మణ్యశర్మ, 'సమాలోచన' పేరిట ఒక పీఠికను, విషయసూచికను, అందిన సమాచారాన్ని తెలుసుకో గలిగాను. పాఠకులకోసం, లోశీర్షిక, జనమంచి

చలసాని నరేంద్ర
9849569050

# కాశ్మీర్ లోయలో ప్రజావిశ్వాసం పొందటమే నిజమైన సవాల్




ఏడు దశాబ్దాలుగా బిజెపి సైద్ధాంతిక అనుబంధం గల సంస్థలు, వ్యక్తులు అందరు కోరుకొంటున్న విధంగా నాటకీయ రీతిలో ఆర్టికల్ 370 జమ్మూ కాశ్మీర్ లో అమలు కాకుండా చాలా సులభంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం చేయ గలిగినది. ఇదొక్క చారిత్రాత్మక మలుపు అని చెప్పవచ్చు. జమ్మూ కాశ్మీర్ ప్రాంతాన్ని మొత్తం భారత దేశంలో సంపూర్ణ విలీనం కావించడంలో ఒక పెద్ద ముందడుగు వేశారని కూడా చెప్పవచ్చు.

ఇటువంటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని, అమలు పరచిన ఘనత మొత్తం హోమ్ మంత్రి అమిత్ షాకు, ప్రధాన మంత్రి మోదీకి దక్కుతుంది. పైగా, దాదాపు ఈ విషయంలో జాతీయ ఏకాభి ప్రాయం వ్యక్తం కావడం, వామపక్షాలు మినహా మిగిలిన రాజకీయ పక్షాలు సహితం ప్రత్యక్షంగానో, పరోక్షంగానే అండగా నిలబడటం అభినందనీయం.

తొలి నుండి కాశ్మీర్ విలీనం సందర్భంగా స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో జరిగిన సంఘటనలు వివాదాస్పదంగా ఉంటూ వచ్చాయి. దేశంలో మిగిలిన సంస్థానాల విలీనం విషయంలో అనుసరించిన పక్రియను ఇక్కడ నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అనుసరించలేదనే విమర్శలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులు రావడానికి ముఖ్యంగా బ్రిటిష్ వలస పాలకులే కారకులు.

ఈ ప్రాంతం వ్యూహాత్మకంగా కీలకమైనది కావడంతో దానిని పాకిస్థాన్‌కు అప్ప చెప్పడం ద్వారా, తమ ఆధీనంలో ఉంచుకోవచ్చని ఎత్తుగడ వేశారు. ఇక్కడ సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకొని అటు రష్యాను, ప్రక్కన ఉన్న చైనాను, సమీపంలో ఉన్న జపాన్‌ను కూడా కట్టడి చేయవచ్చని వ్యూహరచన జరిపారు.

వాస్తవానికి నాటి వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటన్ శ్రీనగర్ వెళ్లి, వారం రోజులపాటు మకాం వేసి, అందుకు రాజా హరిసింగ్ ను ఒప్పించే ప్రయత్నం చేశారు. ఈ ప్రతిపాదనకు నెహ్రూ, పటేల్ కూడా ఒప్పుకున్నట్లు చెప్పారు. అయితే ఆయన మహారాజు విముఖత వ్యక్తం చేయడంతో వెనుతిరిగిరాక తప్పలేదు.

నెహ్రూ మొదటి నుండి కాశ్మీర్ పాలనా బాధ్యతలను షేక్ అబ్దుల్లాకు అప్పచెప్పాలని పట్టుదల చూపడమే కాశ్మీర్ సమస్యాత్మకంగా మారడానికి కారణమైనదని చెప్పవలసిందే. అందుకు రాజా హరిసింగ్ విముఖంగా ఉన్నారు. ఆ సమయంలో అబ్దుల్లా జైలులో ఉన్నారు. అందుకనే భారత్‌లో విలీనంపై రాజా హరిసింగ్ మీన మేషాలు లెక్కపెట్ట వలసి వచ్చింది. చివరకు పాకిస్థాన్ కాశ్మీర్‌ను కంబళించే కుట్ర చేయడంతో విధిలేక భారత్‌లో విలీనం కావించ వలసి వచ్చింది.

అప్పట్లో భారత్‌లో విలీనపత్రంపై సంతకం చేసిన ప్రతి సంస్థానం కూడా తమ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధి సభలో భారత రాజ్యాంగాన్ని ఆమోదిస్తున్నట్లు తీర్మానం చేయవలసి ఉంది. కానీ ఆ సమయంలో కాశ్మీర్ లో ఎన్నికైన అసెంబ్లీ లేకపోవడంతో, ఆ విధంగా అసెంబ్లీ ఏర్పాటై భారత రాజ్యాంగాన్ని లాంఛనంగా ఆమోదించేవరకు భారత రాజ్యాంగం వర్తించే విధంగా కేవలం తాత్కాలిక ప్రాతిపదికన ఆర్టికల్ 370ని రూపొందించారు.

హైదరాబాద్ సంస్థానంలో ప్రజలంతా భారత్‌లో విలీనం కావాలని కోరుకొంటూ ఉంటే ఇక్కడి పాలకుడు నిజాం ఒప్పుకోవడం లేదని నెహ్రూ తటపటాయిస్తు వచ్చారు. కానీ కాశ్మీర్ విషయంలో అక్కడి పాలకుడు విలీనంకు సుముఖంగా ఉన్నప్పటికీ అక్కడి ప్రజలు, అంటే ఆయన దృష్టిలో షేక్ అబ్దుల్లా సుముఖంగా లేరంటూ పేచీలు పెడుతూ వచ్చారు. ఒక విధంగా ద్వంద్వ వైఖరి అనుసరించారు.

అయితే చైనా యుద్ధంలో ఓటమి తర్వాత నెహ్రూ తన పొర పాటును గ్రహించారు. సరిగ్గా 56 సంవత్సరాల క్రితం 1963 డిసెంబర్ 27న లోక్‌సభలో మాట్లాడుతూ ఆర్టికల్ 370ను చెరిపి వేయాలని, కాశ్మీర్ విలీనం సంపూర్ణం కావాలని స్పష్టం చేశారు. అయితే ఆ తర్వాత ఆయన ఆరోగ్యం సరిగ్గా లేకపోవడం, కొద్దీ నెల లకే మృతి చెందడంతో ఆయన ఆ పక్రియను పూర్తి చేయలేక పోయారు. నాటి నెహ్రూ ఇచ్చిన హామీని నేడు మోదీ ప్రభుత్వం నెరవేర్చినట్లు అయింది.

నెహ్రూ మంత్రివర్గంలో హోమ్ మంత్రిగా ఉన్న గుర్జలాల్ నందా అయితే ఆర్టికల్ 370 అంటే లోపల ఖాళీగా ఉన్నటువంటి ఒక గుల్ల వంటిదని, దానిలో ఏమీ లేదని, ఎప్పుడు కావాలి అనుకొంటే అప్పుడు – ఒక రోజులో, 10 రోజులలో, 10 నెలల్లో అంతం చేయవచ్చని లోక్ సభలో చెప్పారు. అయితే నెహ్రూ తర్వాత కాంగ్రెస్

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ammanudi+September+2019**

* * *